
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నంద్యాల
జిల్లా వార్తలు
5
సోమవారం 12 మే 2025



నిర్లక్ష్యపు నీడలో.. లక్ష్యం లేని మత్స్యశాఖ

జిల్లాలో అపార జల వనరులు ఉన్నప్పటికీ నంద్యాల జిల్లా మత్స్యశాఖ వాటిని అందిపుచ్చుకుని మత్స్యసంపదను పెంచడంలో చాలా వెనుకబడింది. సరైన దిశ, ప్రణాళికాబద్ధమైన లక్ష్యం లేని మత్స్యశాఖలో చేపల ఉత్పత్తి, పెంపకంలో తీవ్ర నిర్లక్ష్యం కనపడుతోంది. జిల్లాకు ప్రధానమైన నంద్యాల చేప పిల్లల ఉత్పత్తి, పెంపకం కేంద్రం అధికారుల నిర్లక్ష్యానికి గురై అంపశయ్యలో ఉంది. కోట్లాది విలువచేసే 30 ఎకరాల భూమి ఉన్నా ఆ భూమిని ఉపయోగించుకుని అభివృద్ధి దిశలో ఉత్పత్తి కేంద్రాన్ని పరుగులు తీయించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడమే మరిచిపోయారు. ఉన్న ఉత్పత్తి కేంద్రాన్ని అభివృద్ధి చేయకపోగా వెలుగోడు వద్ద మరో ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పాలంటూ ప్రభుత్వానికి నివేదించి స్థల పరిశీలనకు ఉత్తర్వులు పొందడం విశేషం.

నంద్యాల ఎడ్యుకేషన్, మే 11 (ఆంధ్రజ్యోతి)



నంద్యాల చేపపిల్లల ఉత్పత్తి, పెంపకం కేంద్రం

శిథిలావస్థలో భవనాలు

అధికారుల కార్యాలయాలు, సిబ్బంది నివాసగృహాలతో కళకళలాడిన మత్స్యకేంద్రం నేడు శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతోంది. గతంలో అనుకున్న లక్ష్యాలకంటే రికార్డు స్థాయిలో చేపపిల్లలను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం అడవిగా మారిన ఆస్థలంలో కార్యాలయ భవనాలు, సిబ్బంది నివాసగృహాలు సైతం శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. ఏడీ, ఎఫ్‌డీఓ కార్యాలయాల గోడలకు బీటలు వారాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో అటువైపు అధికారులు రావడమే మానేశారు.



మూతబడిన ఏడీ కార్యాలయం

సోసైటీలకు చేరని చేపపిల్లలు

నంద్యాల మత్స్యకేంద్రం నుంచి సీజన్‌లో 10 లక్షల చేపపిల్లలను ఉత్పత్తి చేసి రిజర్వాయర్లకు, సొసైటీలకు అందజేయాలి. ప్రస్తుతం నంద్యాల మత్స్యకేంద్రంలో ఉత్పత్తి చేసిన 7.5లక్షల చేప పిల్లలను వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో వదిలేసి చేతులు దులుపుకున్నారు. సరిపడా సామర్థ్యత లేకపోవడంతో మరో 5లక్షల పిల్లలను వదిలేందుకు టెండర్లు పిలిచి కొనుగోలు చేసి సబ్సిడీపై రిజర్వాయర్‌లో వదిలారు. ఉన్న ఉత్పత్తి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోకపోగా ప్రైవేట్ మత్స్యకేంద్రాల నుంచి కొనుగోలు చేయడం అత్యంత దారుణం. జిల్లాలో ఉన్న 59 మత్స్య సహకార సొసైటీలు ఉండగా 3,304 మంది సభ్యులు ఉన్నారు. 124 చెరువులు, ఐదు రిజర్వాయర్లు, రెండు లైసెన్స్‌డ్ రిజర్వాయర్లు ఉన్నాయి. వారు సాగుచేస్తున్న చెరువులు, కుంటల్లో 60శాతం మేర చేపపిల్లలను సొసైటీ సభ్యులే కొనుగోలు చేయాలి. మిగిలిన 40శాతం మేర చేపపిల్లలను ప్రభుత్వం వారికి ఉచితంగా ప్రోత్సాహకంగా పంపిణీ చేస్తుంది. కానీ నంద్యాల మత్సకేంద్రం నుంచి సరైన చేపపిల్లల ఉత్పత్తి లేకపోవడంతో సొసైటీలకు ఒక్క చేప పిల్లను కూడా ఇవ్వలేకపోయారు.

సిబ్బంది కొరత

మత్స్యకేంద్రంలో ఆరుగురు ఫిషర్‌మెన్లు, ఇద్దరు వాచ్‌మెన్లు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు ఉండాలి. కానీ ఇద్దరు ఫీల్డ్‌మెన్లు మాత్రమే అన్నీ తామై విధులు నిర్వహిస్తున్నారు. వారే చేపలు పట్టాలి, వారే కాపలాగా ఉండాలి. వారి విధులు వారు నిర్వర్తించాలి. వారే చేపపిల్లలను పోషించాలి. అక్కడే విధులు నిర్వర్తిస్తూ పర్యవేక్షించాల్సిన అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా కేంద్రంలోని జేడీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. కేవలం ఎఫ్‌డీఓ మాత్రమే అప్పుడప్పుడూ వచ్చిపోతున్నట్లు తెలిసింది.



- 59 మత్స్య సహకార సొసైటీలకు మూలబిందువు
- అడవిని తలపిస్తున్న మత్స్యకేంద్రం
- లక్ష్యంవైపు సాగని చేపపిల్లల ఉత్పత్తి
- రెండు రిజర్వాయర్లకే పరిమితమైన చేపపిల్లల విడుదల

ఉత్పత్తి కేంద్రాన్ని అభివృద్ధి చేస్తాం



నంద్యాల చేపపిల్లల కేంద్రం ఉమ్మడి జిల్లాలోనే అతి పెద్ద కేంద్రం. తగిన సిబ్బంది, సరైన ఆర్థిక సహకారం లేకపోవడంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోతున్నాం. కార్యాలయ భవనాల నిర్మాణానికి, మరింత చేపపిల్లల ఉత్పత్తి సామర్థ్యం పెంచేవిధంగా పాండ్స్ నిర్మించాలని ఉద్దేశ్యంతో కేసీ ఇంజనీర్లకు తగు అంచనాలు వేయాలని కోరాం. వారి నుంచి నిర్మాణ వ్యయ అంచనాలు రాగానే ప్రభుత్వానికి నివేదిస్తాం. ఉన్న భూమిని కూడా సద్వినియోగం చేసుకుంటాం. వెలుగోడు వద్ద కూడా సీడ్‌ఫాం పెట్టడానికి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. స్థలం కోసం చూస్తున్నాం.

- ఏవీ రాఘవరెడ్డి, జాయింట్ డైరెక్టర్, నంద్యాల



అడవిని తలపిస్తున్న మత్స్యశాఖ కేంద్రం

భానుడి భగభగలు

అత్యధికంగా పాణ్యంలో 41.92 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు



నిర్మానుష్యంగా నంద్యాల టీటీడీ రోడ్డు

నంద్యాల ఎడ్యుకేషన్, మే 11 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా పాణ్యంలో ఆదివారం 41.92 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం చల్లగాలులు వీచినప్పటికీ 11గంటలకే భానుడు ఉగ్రరూపం దాల్చాడు. ఉదయం నుంచి సాయంత్రం 5గంటల వరకు అధిక ఉష్ణోగ్రతతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే హడలిపోయారు. పాణ్యం తర్వాత పాములపాడు 41.2, దొర్నిపాడు 41.89, బండిఆత్మకూరు 41.71, అవుకు 41.38, మహానంది 41.24, ఆళ్లగడ్డ 40.95, రుద్రవరం 40.59, నంద్యాల 40.52, సంజామల 40.47, నందికొట్కూరు 40.22 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే కోవెలకుంట్ల 40.22, బనగానపల్లె 40.03, చాగలమర్రి 39.76, కొత్తపల్లె 39.68, జూపాడుబంగ్లా 39.64, బేతంచర్ల 39.39, గోస్పాడు 39.11, గడివేముల 39.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ సంస్థ వెల్లడించింది.

కర్నూలు జిల్లాలో..

కర్నూలు జిల్లాలో కర్నూలు నగరం 40.78, కల్లూరు 39.38, వెల్దుర్తి 39.1, మంత్రాలయం 39.09, కోడుమూరు 38.79, కౌతాళం 38.59, ఓర్వకల్లు 38.59, హొళగుంద 38.59, దేవనకొండ 38.56, నందవరం 38.4, తుగ్గలి 38.3, సి.బెళగల్ 38.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కోసిగి 38.2, మద్దికెర 38.2, ఎమ్మిగనూరు 38.16, గోనెగండ్ల 38.0, కృష్ణగిరి 38.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ సంస్థ వెల్లడించింది.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

నంద్యాల నూనెపల్లె, మే 11 (ఆంధ్రజ్యోతి): నంద్యాల కలెక్టరేట్‌లోని సెంటనరీ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నట్లు కలెక్టర్ రాజకుమారి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు వినతులను స్వీకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు అందరూ హాజరు కావాలన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

కార్యదర్శులకు మంచి రోజులు

- పంచాయతీరాజ్‌లో ప్రక్షాళన
- సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం
- గ్రేడ్లను బట్టి హోదాలు
- గాడి తప్పిన పాలన పట్టాలెక్కేనా?
- మొండిచేయి చూపిన గత ప్రభుత్వం

కర్నూలు కలెక్టరేట్, మే 11 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అస్తవ్యస్తంగా ఉన్న పంచాయతీ రాజ్ శాఖను ప్రక్షాళన చేయనుంది. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శుల్లో ఆరు గ్రేడ్ల వ్యవస్థ ఉండటంతో అటు పదోన్నతులు లభించక.. ఇటు తక్కువ స్కేల్ జీతంతో కాలం వెల్లదీస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-4 జీతభత్యాలు, జూనియర్ అసిస్టెంట్ హోదాకు సమానం. కానీ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-3 జీతభత్యాలు సీనియర్ అసిస్టెంట్‌కు సమానం కాదు. సాధారణంగా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి జీతభత్యాలు పరిపాలన అధికారి కొలువుతో సమానంగా ఉండాలి. గెజిటెడ్ హోదా కూడా ఉండాలి. ఇక గ్రేడ్- 5, 6 పంచాయతీ కార్యదర్శి జీతభత్యాలు రికార్డు అసిస్టెంట్‌స్థాయిలో ఉండటం మరీ దారుణం. గత ప్రభుత్వం వీరిని దాదాపు మూడేళ్ల పాటు ప్రొబేషన్‌లో ఉంచి కేవలం రూ.15వేలు జీతమిచ్చి వారి జీవితాలతో ఆటాడుకుంది. వీరికి మూడు నోషనల్ ఇంక్రిమెంట్లు చెల్లించకుండా మొండిచేయి చూపింది. దీంతో అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతభత్యాలతో వారు సతమతమవుతున్నారు.

నాలుగు గ్రేడ్లుగా కుదింపు

ప్రస్తుతం ఉన్న ఆరు గ్రేడ్ల వ్యవస్థను నాలుగు గ్రేడ్లుగా కుదించాలని ప్రభుత్వం సంకల్పించింది. పదివేల జనాభా పైబడి కోటి రూపాయల సంవత్సర ఆదాయం కలిగిన పంచాయతీలలో ఇకమీదట స్పెషల్ గ్రేడ్ పంచాయతీ కార్యదర్శి ఉంటారు. వీరు డిప్యూటీ ఎంపీడీవో హోదాకు సమాన స్థాయిని కలిగి ఉంటారు. 4000 నుంచి 10వేల జనాభా కలిగి రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకు ఆదాయం ఉన్న మండల కేంద్ర గ్రామ పంచాయతీలకు గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి నాయకత్వం వహిస్తారు. ఇక 2వేల నుంచి 4వేల జనాభా కలిగిన గ్రామ పంచాయతీలకు గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శిని నియమిస్తారు. 2000లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీలను గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శులకు అప్పగిస్తారు.



కర్నూలు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం

16వ తేదీలోపు నివేదిక

ఈ ప్రతిపాదనలపై ఈ నెల 13న డిప్యూటీ ఎంపీడీవోలతో, డివిజనల్ పంచాయతీ అధికారులతో ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 16వ తేదీలోగా కలెక్టర్లు తమ పరిశీలనకు వచ్చిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నారు. పంచాయతీ కార్యదర్శులు తమ జీతభత్యాలను సెకండరీ గ్రేడ్ టీచర్ స్థాయికి తక్కువ కాకుండా నిర్ణయించాలని అభ్యర్థిస్తున్నారు. సాధారణంగా ప్రతి కార్యాలయంలో జూనియర్, సీనియర్ గుమస్తాలు, పరిపాలన అధికారులు ఉంటారు. వారి వేతన స్కేళ్లకు అనుగుణంగా పంచాయతీ కార్యదర్శులకు మూడు గ్రేడ్లు ఏర్పరిచి జీతభత్యాలు నిర్దేశించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా వారి వేతన స్కేళ్లను సవరించేందుకు కసరత్తు చేస్తోంది. గాడి తప్పిన గ్రామ పంచాయతీ పరిపాలన ఈ నిర్ణయాలతో తిరిగి పట్టాలెక్కుతుందని భావిస్తున్నారు.

పేదల ఇంట అభివృద్ధి వెలుగులు..!

- పీ4 ద్వారా 43,021 కుటుంబాల గుర్తింపు
- ముందుకొచ్చిన 458 మంది మార్గదర్శకులు
- మరింత మంది కోసం అన్వేషణ

పేదల ఇంట అతి త్వరలోనే అభివృద్ధి వెలుగులు రానున్నాయి. క్షేత్రస్థాయిలో నిరుపేద కుటుంబాలను గుర్తించి వారిలో పేదరికాన్ని నిర్మూలించి, వారికి మెరుగైన జీవితాలు అందించాలనే లక్ష్యంతో పీ-4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ఎక్కడికి అక్కడ ఇంటింటా సర్వేలు చేసి 43,021 కుటుంబాలను అర్హులుగా గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ఆ కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శకులను గుర్తించేందుకు అధికారులు శ్రమిస్తున్నారు. జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, దేశ విదేశాల్లో జీవించే వారిని ఎంపిక చేయడంపై కసరత్తు సాగుతోంది. ఇప్పటికే 458 మంది మార్గదర్శకులను గుర్తించారు. మరింత మంది కోసం జిల్లా యంత్రాంగం అన్వేషణ పక్రియను వేగవంతంగా చేస్తోంది. ఆ దిశగా కలెక్టర్ రాజకుమారి కూడా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. ఏది ఏమైనా పీ-4 నిర్ణయం పూర్తయితే జిల్లాలోని నిరుపేదల ఇంట్లో అభివృద్ధి వెలుగులు ప్రసరించనున్నాయి.

నంద్యాల, మే 11 (ఆంధ్రజ్యోతి): సమాజంలో బాగా ఆర్థికంగా స్థిరపడి అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన 10 శాతం.. కనీసం తమ జన్మభూమిలో అత్యంత నిరుపేదలైన 15 నుంచి 20శాతం మంది పేద ప్రజలకు చేయూతనిచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీ-4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామం) అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లాలో పేదరిక నిర్మూలన లక్ష్యాన్ని చేదించే దిశగా జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా యంత్రాంగం కూడా ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారించింది. జిల్లా వ్యాప్తంగా నివసించే 6,71,086 కుటుంబాలపై ఇంటింటా సర్వే చేసి 43,021 కుటుంబాలను అర్హులుగా గుర్తించి ఎంపిక చేశారు. ప్రధానంగా ఆర్థిక, జీవన స్థితిగతులు, విద్య, తదితర అంశాల పరంగా సర్వే చేసి ఎంపిక చేయడం జరిగింది. దీంతో ప్రభుత్వం ఆయా కుటుంబాలను బంగారు కుటుంబాలుగా నామకరణం చేసింది. అధికార యంత్రాంగం కూడా పల్లె, పట్టణం, నగరం అనే తేడా లేకుండా ఎక్కడైనా నివసించే కఠిక పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి వారందరినీ పేదరికం నుంచి బయటకు వేయాలనే ఆశయంతో అర్హులుగా ప్రకటించారు.

లక్ష్యం ఇదే

అధికారులు గుర్తించిన 43,021 కుటుంబాల్లో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం. ఉద్యోగ, ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ సదుపాయం కల్పించడం. నివాస ప్రాంతాలతో పాటు ఇంటి ఆవరణలో వారి జీవన శైలికి అనుగుణంగా కనీస సౌకర్యాలు కల్పించడం. అంతేకాకుండా ఆయా కుటుంబాలు ఆర్థికంగా నిలుదొక్కునే విధంగా పలు రూపాల్లో అవసరమైన ఆర్థిక సాయం అందించే దిశగా ప్రభుత్వం సంకల్పించింది. మరోవైపు వీరందరికీ సహాయసహకారాలు అందించేందుకు మార్గదర్శకులను గుర్తించే విధంగా ప్రభుత్వం అదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా యంత్రాంగం కూడా ఇప్పటికే 457 మంది మార్గదర్శకులను గుర్తించారు. మరింతమంది మార్గదర్శకులను గుర్తించే అన్వేషణ జిల్లాలో సాగుతోంది.

పెద్ద పెద్ద వ్యాపారులు..

గుర్తించిన నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు పీ-4 కింద వివిధ ప్రాంతాల్లో ఉండే పారిశ్రామికవేత్తలు, ప్రముఖ వైద్యులు, ఎన్ఆర్ఐలు, బడా బిల్డర్లు, లాయర్లు, పెద్దపెద్ద వ్యాపారులు మార్గదర్శకులుగా అధికార యంత్రాంగం గుర్తించే దిశగా అన్వేషణ సాగుతోంది. ఇదే విషయంపై కలెక్టర్ కూడా ప్రత్యేక చొరవ తీసుకుని మరీ జిల్లాలోని అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. మరోవైపు జిల్లాలో ఉన్నతవంతుల జాబితాపై కూడా ఆరాతీస్తున్నారని సమాచారం. భవిష్యత్‌లో వీరు కూడా సదరు కుటుంబాలకు (బంగారు కుటుంబాలు) మార్గదర్శకులుగా మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా నిత్యం కలెక్టర్ పీ-4పై సమీక్షలు, సమావేశాలు నిర్వహించి తగిన అదేశాలు జారీచేస్తుండటంతో క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం కూడా సదరు అన్వేషణలో నిమగ్నమయ్యారు.



మార్గదర్శకుల గుర్తింపు కొనసాగుతోంది



జిల్లాలో పీ-4 కార్యక్రమంతో అర్హులైన 43,021 నిరుపేద కుటుంబాలను గుర్తించాం. ఆయా కుటుంబాలను ఆదుకునేందుకు వీలుగా మార్గదర్శకుల గుర్తింపు పక్రియ నిత్యం సాగుతోంది. ఇప్పటికే 457 మందిని గుర్తించాం. త్వరలో మరింత మందిని గుర్తిస్తాం. మార్గదర్శకులు కూడా ఎవరైనా వారికి జాబితాలో ఇష్టమైన కుటుంబాలను ఎంపిక చేసుకుని తగిన విధంగా ఆదుకోవచ్చు. నిరుపేదలకు పీ-4 విధానం ఒక వరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయం.

- కలెక్టర్ రాజకుమారి, నంద్యాల



రాఘవేంద్రుని సన్నిధిలో ఉపేంద్ర

మంత్రాలయం, మే 11 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామిని తెలుగు, కన్నడ సినీ నటుడు ఉపేంద్ర ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనతో పాటు కన్నడ సినీ నటి తార కూడా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి దర్శనార్థం వచ్చిన వీరికి మఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి జ్ఞాపిక, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.



పీఠాధిపతి నుంచి జ్ఞాపికను అందుకుంటున్న నటుడు ఉపేంద్ర

సేవకు ప్రతిరూపాలు..



● అంకితభావంతో విధులు ● నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

కర్నూలు హాస్పిటల్, మే 11 (ఆంధ్రజ్యోతి): తెల్లని మల్లెపువ్వు లాంటి దుస్తులు.. నెత్తిన చిన్న టోపీ.. చెరగని చిరునవ్వు.. ఆప్యాయమైన పలకరింపుతో మన కళ్లెదుట కదలాడే సేవామూర్తులు.. మన నర్సులు. వయస్సులో చిన్న వారైనా, పెద్దవారైనా ఎంతో గుండె ధైర్యంతో రోగిలో భరోసా నింపే చల్లని నేస్తాలు వారు. వార్డులోని రోగులే జగమంత కుటుంబంగా బావిస్తూ తల్లిలా, సోదరిలా సపర్యలు చేసే మానవతామూర్తులు. ఎన్నో సందర్భాల్లో మేమున్నామనీ నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివి. నర్సింగ్ వృత్తికి హుందాతనాన్ని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ మే 12వ తేదీ 1820న జన్మించారు. నర్సింగ్ వ్యవస్థను స్థాపించిన ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను స్మరిస్తూ ప్రతిఏటా మే 12న నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. టర్కీలో క్రిమియన్ యుద్ధంలో బ్రిటీష్, మిత్ర రాజ్యాల సైనికులకు ఫ్లోరెన్స్ కీలకమైన సహాయాన్ని అందించినట్లు చరిత్ర చెబుతోంది.

ఉమ్మడి జిల్లాలో 1,500 మంది

ఉమ్మడి జిల్లాలో 1500 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్నారు. కర్నూలు జిల్లాలోని 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 105 మంది, నంద్యాల జిల్లాలోని 52 పీహెచ్‌సీల్లో 150 మంది, సీహెచ్‌సీల్లో 150 మంది, కర్నూలు జీజీహెచ్, నంద్యాల జీజీహెచ్, ఆదోని జీజీహెచ్‌లో వేయి మంది ఎంసీహెచ్ పరిధిలో ఎన్ఎస్‌సీయు, ఎన్ఆర్‌సీ, ఎన్ఐసీయుల్లో 50 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు పని చేస్తున్నారు. కర్నూలు జీజీహెచ్‌లో 42 మంది హెడ్ నర్సులు రెగ్యులర్ స్టాఫ్ నర్సులు 99 మంది, ఓల్డ్ కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు 319 మంది, ఎన్‌హెచ్ఎం, ట్రామకేర్ కింద 50 మంది పని చేస్తున్నారు. కొత్తగా వచ్చిన స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో 25 మంది నర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.



నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తించాలి



తెలంగాణ ప్రభుత్వం నర్సులను నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తించింది. అలాగే ఏపీలో కూడా నర్సులను ప్రభుత్వం నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తించాలి. అదే హోదాతో పిలవాలి. ప్రభుత్వం త్వరగా నర్సులను నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలి. 32 సంవత్సరాలుగా నర్సింగ్ వృత్తిలో కొనసాగుతున్నా. గోనెగండ్ల పీహెచ్‌సీలో నెలకు 30 డెలివరీలు నిర్వహిస్తుండటం ఎంతో సంతృప్తిని ఇస్తోంది. కర్నూలు జీజీహెచ్‌లో కరోనా సమయంలో రోగులకు సేవలందించా.

- ఎన్.లక్ష్మినరసమ్మ, హెడ్ నర్సు, గోనెగండ్ల పీహెచ్‌సీ

తల్లికి ఆనందం.. మాకు తృప్తి



ప్రసవం అనంతరం పుట్టిన బిడ్డను తల్లి చేతిలో పెట్టినప్పుడు కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని లేబర్‌రూంలో స్టాఫ్ నర్సుగా విధులు నిర్వహించడం ఎంతో సంతృప్తిని ఇస్తుంది. ప్రతి రోజు 15 నుంచి 16 వరకు కాన్పులు జరుగుతాయి. గర్భిణులకు, బాలింతలకు సేవలు చేయడం సంతోషాన్ని ఇస్తుంది.

- ఎం.కళ్యాణి, స్టాఫ్ నర్సు, కర్నూలు జీజీహెచ్

సేవ చేయాలనే సంకల్పంతోనే



సేవ చేయాలనే సంకల్పంతోనే నర్సు వృత్తిని ఎంచుకున్నా. గౌరవానికి ప్రతీక నర్సు వృత్తి. కర్నూలు జీజీహెచ్‌లో 2010లో ఏఎంసీకి ఇన్‌చార్జిగా అత్యవసర రోగులకు సేవలందించాను. ఆసుపత్రికి క్యాజువాల్టీ ఏఎంసీ అనేవి రెండు కళ్లలాంటివి. అందుకే రెండు విభాగాల్లో ఎక్కువగా పని చేసేందుకు ముందు ఉన్నా. పత్తికొండ సీహెచ్‌సీ నుంచి కర్నూలు జీజీహెచ్‌కు కరోనా సమయంలో వచ్చా. ఆ విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను తెగించి విధులు నిర్వహించాను. రెండుసార్లు కోవిడ్ పాజిటివ్ వచ్చినా ధైర్యంతో బాధ్యతలు నిర్వహించాను.

- ఎస్.పి.సావిత్రీబాయి, నర్సింగ్ సూపరింటెండెంట్, కర్నూలు జీజీహెచ్.



కరోనా సమయంలో సేవలు



కరోనా సమయంలో ప్రాణాలను తెగించి పని చేశాను. మేల్ నర్స్‌గా ప్రత్యక్షంగా సేవ చేయడమే కాకుండా పరోక్షంగా రోగులకు ఆక్సిజన్ అందుబాటులో ఉండేలా వారికి అవసరమైన బెడ్స్ అందించడం ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ నర్సుగా సేవలు చేశాను. ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్‌గా కర్నూలు జీజీహెచ్‌లో ఆర్గాన్ డోనేషన్ జరిగిన సందర్భం ఎంతో సంతృప్తినిచ్చింది.

- సంపత్ కుమార్, కర్నూలు జీజీహెచ్

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు న్యూసిటీ, మే 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మంత్రి నారా లోకేశ్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎస్వీ కాంప్లెక్స్ సమావేశ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి విడుదల రజనిపై పోలీసులు దౌర్జన్యం చేయడం దారుణమన్నారు. రాజకీయ, ముఖ్యమంత్రిగా అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ఈవిషయంలో ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. 84సంవత్సరాల మాజీ ఎమ్మెల్యే చెన్నకేశరెడ్డిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అతి ఉత్సాహంతో పోలీసులు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు రాఘవేంద్రనాయుడు, ధనుంజయ ఆచారి, షరీఫ్ పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నిలుద్దాం

● టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య ● కొనసాగుతున్న 'జై జవాన్' కల్చరల్ ఫెస్ట్



జై జవాన్ కల్చరల్ ఫెస్ట్‌లో మాట్లాడుతున్న పత్తి ఓబులయ్య

కర్నూలు కల్చరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్ కవ్వింపులు, కాల్పులకు పాల్పడితే 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతుందని ప్రధాని మోదీ ప్రకటించారని, అందుకు పౌరులు మద్దతుగా నిలవాలని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య పిలుపునిచ్చారు. టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న 'జై జవాన్ కల్చరల్ ఫెస్ట్' రెండో రోజు కార్యక్రమాలు ఆదివారం రాత్రి కొనసాగాయి. ఈ సందర్భంగా కళాకారుల దేశభక్తిని ప్రబోధించే పాటలు, కళారూపకాలు, దేశభక్తి గేయాలు ప్రత్యేకంగా నిలిచాయి. కళాకారులు, గాయకులు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయ యుద్ధం వార్‌సీన్‌లో రామునిగా నటించిన మొగలివల్లి రవికుమార్ భరతమాత చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, దేశభక్తిని చాటిచెప్పారు. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య మాట్లాడుతూ దేశంలో యుద్ధ వాతావరణం ఇంకా ముగియలేదని, సైనికులు అప్రమత్తంగా ఉంటూ దేశాన్ని కాపాడాలని మోదీ పిలుపు నిచ్చారని గుర్తు చేశారు. సైన్యానికి భారత ప్రజల మద్దతు, ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని, ఈ నేపథ్యంలోనే భారత జవాన్లకు మద్దతుగా, వారికి సంఘీభావం తెలుపుతూ ఈనెల 16 వరకు జై జవాన్ సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. రెండో రోజు కార్యక్రమాల్లో నాట్యాచార్యుడు నారాయణ స్వామి శిష్యబృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అలాగే సంగా ఆంజనేయులు, కె.బాలవెంకటేశ్వర్లు, వాల్మీకి రాముడు సైనికుల వేషధారణలో ప్రదర్శనలు ఇచ్చారు. గాయకులు మహ్మమద్ మియా, చంద్రకంటి మద్దయ్య బృందం ఆలపించిన దేశభక్తి గీతాలు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపాయి. అనంతరం మొలగవల్లి రవికుమార్ శ్రీరామునిగా, నెల్లూరు ఈశ్వర్‌గౌడ్ ఆంజనేయుడుగా నటించిన శ్రీరామాంజనేయ యుద్ధం (వార్‌సీన్) నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాసమితి పూర్వ అధ్యక్షులు పి.దస్తగిరి, నారాయణ స్వామి, కార్యక్రమం కన్వీనర్ పి.రాజారత్నం, సభ్యులు వి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **నేడు కవయిత్రుల సమ్మేళనం :** జై జవాన్ కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సాయంత్రం డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, కా.వెం. సుబ్బలక్ష్మమ్మ, సునీతల ఆధ్వర్యంలో దేశభక్తిని ప్రబోధించే కవయిత్రుల సమ్మేళనం, దేశభక్తి గీతాల ఆలాపనలు ఉంటాయి.



భరతమాత చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న రాముని పాత్రధారి

భార్య మృతితో ఆత్మహత్యాయత్నం

కోలుకోలేక భర్త మృతి.. అనాథలుగా మారిన పిల్లలు

దేవనకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పి.కోటకొండ గ్రామంలో భార్య మృతి వార్తతో ఆత్మహత్యాయత్నం చేసిన భర్త కోలుకోలేక మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన మేరకు.. ఈ నెల 1వ తేదీన కురువ అరుణ(25) మృతిచెందింది. భర్త పులకుర్తి కురువ సూర్యప్రతాప్(29) పొలంలో పని చేసుకుంటుండగా భార్య మృతి వార్త విని మనస్తాపంతో చెట్టుకు ఉరి వేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం కర్నూలు వైద్యశాలలో మృతి చెందాడు. తల్లిదండ్రుల మృతితో ఇద్దరు చిన్నారులు అనాథలు కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. తండ్రి పులకుర్తి రామాంజినేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సైన్స్‌పై దృష్టి పెట్టాలి

- మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం
- ప్రజల్లో శాస్త్రీయ అంశాలు పెంపొందించాలి
- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్
- జేవీవీ ప్రాంతీయ వర్క్‌షాప్



మాట్లాడుతున్న జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం

డోన్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో అభివృద్ధితో పాటు సైన్స్‌పై దృష్టి పెట్టాలని జన విజ్ఞాన వేదిక(జేవీవీ) వ్యవస్థాపక నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీసుధ పాఠశాలలో ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల జేవీవీ ప్రాంతీయ వర్క్‌షాపు జిల్లా అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆవేదిక జెండాను బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఆయన మాట్లాడారు. శాస్త్ర పరిశోధనలకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. మానవుడు ప్రకృతి రహస్యాలను ఛేదిస్తూ అందులోని భౌతిక సూత్రాలను కనుగొంటూ ఆధునిక మానవునిగా ప్రసిద్ధి చెందాడన్నారు. అనంతరం జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ అంశాలు పెంపొందిం చేందుకు ప్రతి పౌరుడిని కృషిచేయాలని అన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వడగాల్పుల ప్రదేశాల్లో శీతల కుటీరాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో జేవీవీ జిల్లా ప్రధానకార్యదర్శి మాణిక్యంశెట్టి, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రంగన్న, రాష్ట్ర నాయకులు సాకే భాస్కర్, నాలుగు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామిరెడ్డి, లక్ష్మినారాయణ, ఆదిశేషు, మహేంద్రరెడ్డి, ఖాజా హుశేన్, ప్రసూన, వెంకటేశ్, హనీఫ్, సర్వజ్ఞమూర్తి, లతీఫ్, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కనులపండువగా నారసింహుడి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కోడుమూరు రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముడుమలగుర్తిలో లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి రథోత్సవం ఆదివారం సాయంత్రం కనులపండువగా జరిగింది. వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని ఉదయం ఆలయంలో అభిషేకాలు, హోమం నిర్వహించారు. మధ్యాహ్నం పురోహితులు వేదమంత్రోచ్చారణలతో స్వామిఅమ్మవార్లకు కల్యాణం జరిపించారు. సోమవారం ముగ్గులు, ఎద్దులు బండలాగుడు పోటీలు, మంగళవారం పొట్టేళ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



వేల్పనూరులో ముఖ్య నాయకులతో సమావేశమైన జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్

వెలుగోడు, మే 11 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని నంద్యాల జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మంత్రి శనివారం రాత్రి వేల్పనూరుకు చేరుకున్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఇంట్లో బసచేశారు. ఆదివారం ఉదయం నియోజకవర్గంలోని పలు ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమిస్తున్న ప్రతి నాయకుడికి న్యాయం జరుగుతుందన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదులో శ్రీశైలం నియోజకవర్గంలో కష్టపడిన నాయకులను అభినందించారు. తెలుగుగంగ ఉద్యోగులు మంత్రిని కలిసి తమకు రెగ్యులర్ చేయాలని, కొంతమంది కాంట్రాక్టర్లు బిల్లులు అందడం లేదని, సకాలంలో అందేలా చూడాలని, వెలుగోడు పట్టణానికి చెందిన పలు మైనార్టీలు, ఈద్గా రేఖియాబీ దర్గా, మసీదు నిర్మాణం కోసం పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని మంత్రిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే బుడ్డా సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, టీడీపీ నాయకులు అన్నారపు శేషిరెడ్డి, అబ్దుల్‌కలాం, ఖలీల్, రసూల్, సురేశ్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **మే 22, 2025**న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా **మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల** మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068762019030	సుమిత్ర గురువగల్
068762019041	షికిల్ ఖుర్ మహమ్మద్ హుస్సేన్
శాఖ పేరు: ఆమదాలవలస	
735962000376	మంగిశెట్టి రాంబాబు
శాఖ పేరు: అనంతపురం- బళ్లారి రోడ్	
460462000224	కె రాధమ్మ
శాఖ పేరు: అనంతపురం- రాంనగర్	
355162003804	కొండ్రెడ్డి రమణా రెడ్డి
355162003809	దూదేకుల అల్లి పీరా
శాఖ పేరు: అనపర్తి	
067762014494	తెటలి శ్రీనివాస రెడ్డి
067705017323	ముత్యాలశెట్టి కుమారి
067705016007	నాగిరెడ్డి ద్వారంపూడి
067762017358	విద్యా సాగర్ తిరగతి
శాఖ పేరు: బాపులపాడు- హనుమాన్ జంక్షన్	
412862003126	ముడి వెంకట లీలా కృష్ణ
శాఖ పేరు: కడప	
067462014191	షేక్ మస్తాన్
శాఖ పేరు: డోన్	
794962000071	అర్లగుంట్ల విజయ్ కుమార్
శాఖ పేరు: గుంతకల్	
067162015995	దాసరి నాగరాజు
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179762006434	సూరేపల్లి కొండ
179762006426	రాయల నాగేశ్వరావు
శాఖ పేరు: కంచికచర్ల	
069762020631	మద్దులూరి కోటేశ్వరరావు
069762021455	మద్దులూరి కోటేశ్వరరావు
శాఖ పేరు: కరివెన	
752462000664	పి మదనసావలి
శాఖ పేరు: కావలి	
069362013508	సుందర రామి రెడ్డి కోట
శాఖ పేరు: కొవ్వూరు	
378762001153	లీను పావని ప్రియా రమ్య
శాఖ పేరు: కర్నూలు	
027962019129	కురువ మధు శేఖర్

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: నందలూరు	
177505000730	గండికోట గంగాదేవి
శాఖ పేరు: నంద్యాల	
068862014393	షేక్ కరీమ్
068862014841	అనుపూరి వేదవతి
శాఖ పేరు: నర్సీపట్నం	
400262000705	దొంగబంటి రాంబాబు
శాఖ పేరు: ఒంగోలు	
131362009219	మిత్సాల యేసులు
శాఖ పేరు: పార్వతీపురం	
070162016333	ములగాని సరోజిని
శాఖ పేరు: పెద్ద టేకూరు	
285705000899	నాయకటి నాగరాజు
శాఖ పేరు: పోరంకి	
236862001737	శ్రీరమణి మణిలక్ష్మి
236862002122	మోటూరి వెంకట హేమంత్
శాఖ పేరు: పుల్లంపేట	
204662000606	పల్లిపి మంజుల
204662000607	పల్లిపి మంజుల
శాఖ పేరు: పుట్టపర్తి	
130662008002	సాయి ప్రభు వెల్లాల్
శాఖ పేరు: రాజమండ్రి- దానవాయిపేట	
118562004772	మామిడి వీర వెంకట రామ జ్యోతిర్మయి
శాఖ పేరు: రాజంపేట	
067662011488	తిప్పన హరిప్రసాద్
067662011348	పెదికొండల లక్షుమ్మ
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362016146	పెమ్మనబోయిన గోపాలకృష్ణ
శాఖ పేరు: తాడిపత్రి	
130562007773	షేక్ మొహమ్మద్ రఫీ
130562007783	గంగిరెడ్డి గారి ప్రతాపరెడ్డి
శాఖ పేరు: తిరువూరు	
395962001885	షేక్ ఫాతిమా
395962002106	షేక్ ఫాతిమా
శాఖ పేరు: తుని	
197962012946	లీవి సూర్యచక్రం
శాఖ పేరు: విశాఖపట్నం- అచ్యుతాపురం	
421062000792	వెంకట వినోద్ కుమార్ వేగి
శాఖ పేరు: విశాఖపట్నం-కూర్మనపాలెం	
437962000946	నవజ్యోతి సాహూ
శాఖ పేరు: విస్సన్నపేట	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
460062000137	మట్టా సత్యనారాయణ
శాఖ పేరు: హనుమకొండ	
307205002334	రొట్టె రాజు
307262002601	ఇంజరాపు శ్రీను
307262002046	బొల్లి శోభరాజు
శాఖ పేరు: ఉయ్యూరు- ఆంధ్రప్రదేశ్	
375962002390	మహమ్మద్ హసన్ బాషా
శాఖ పేరు: యర్రగుంట్ల	
131062006972	నాసర్ల గాయత్రి
శాఖ పేరు: బెంగళూరు- బత్తరహళ్లి	
369862002353	అల్లూరి రాజేష్
369862002344	అల్లూరి రాజేష్
శాఖ పేరు: భువనగిరి	
380162005165	మేడమైన రాజు
శాఖ పేరు: చెన్నై- అశోక్	
365862000441	సోదా హరీష్
శాఖ పేరు: చౌటుప్పల్	
756262000732	బొప్పరి సాయి కుమార్
756262000790	బొప్పరి సాయి కుమార్
శాఖ పేరు: గద్వాల్	
092062015479	కె హరీష్
శాఖ పేరు: కోతులనాడిపల్లె	
222262001735	గుడిసె నారాయణమ్మ
శాఖ పేరు: కోరుట్ల	
775562000419	గూట్ల లక్ష్మీ శ్రీ
శాఖ పేరు: కొత్తూరు	
760862001054	సదల కుమార్
శాఖ పేరు: పరకాల	
749262002924	చెలిక శోభన్ బాబు
శాఖ పేరు: పూణే- అప్పర్ నగర్ దాస్ రోడ్	
187862002633	వేలూరి జనార్దన్ రెడ్డి
శాఖ పేరు: సత్తుపల్లి	
792562000120	మరిపాడ సూర్యనారాయణ
శాఖ పేరు: షాద్‌నగర్	
144762002378	వివేక్ కుమార్
శాఖ పేరు: సిద్దిపేట	
069162020934	జమలి స్వామి
069162023364	శీల యాదగిరి
శాఖ పేరు: తాండూరు	
379862007141	పొతం వెంకటేశం
శాఖ పేరు: వరంగల్- జేపీఎన్ రోడ్	
092262008619	నల్లిపెల శివకుమార్
శాఖ పేరు: జహీరాబాద్	
083662016526	పరిమలి వసంతరావు

తేది : 12.05.2025
ప్రదేశం: అనంతపురం, అనకాపల్లి, అన్నమయ్య, కాకినాడ, తూర్పు గోదావరి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, విశాఖపట్నం, వై.ఎస్.ఆర్, వరంగల్, తాండూర్ (రంగారెడ్డి జిల్లా), సిద్దిపేట, ప్రకాశం, నల్గొండ, నెల్లూరు, మహబూబ్‌నగర్, కోరుట్ల, అత్మకూర్, చిత్తూరు

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

పోస్టరు ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్

నంద్యాల ఎడ్యుకేషన్, మే 11 (ఆంధ్రజ్యోతి): నంద్యాల గురురాజా విద్యాసంస్థలో 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సంబంధించిన పోస్టర్‌ను న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల ముద్రించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు 597 మార్కులతో పాటు ఆరుగురు విద్యార్థులు 590కి పైగా మార్కులు సాధించారని అన్నారు. ఉత్తమ ఫలితాలతో పాటు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు పొందడం గర్వకారణమని మంత్రి కొనియాడారు.

రైళ్ల సర్వీసులను పునరుద్ధరించాలి

నంద్యాల రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సర్వీసులను పునరుద్ధరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు కోరారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు నుంచి విజయవాడ ప్రాంతాలకు సౌకర్యంగా ఉండే రైళ్లను పునరుద్ధరించాలన్నారు. పలు ప్రాంతాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, వ్యవసాయ య కూలీలు, రైళ్ల ద్వారా ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. హుబ్లీ-విజయవాడ, విజయవాడ- హుబ్లీ, బెంగళూరు కంటోన్మెంట్ నుంచి విజయవాడ, విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లే రైళ్లను పాత సమయాలలోనే కొనసాగించాలన్నారు. గుంతకల్లు-కర్నూలు రైలు సర్వీసును కూడా పునరుద్ధరించాలని కోరారు. నంద్యాల-తిరుపతి రైలును చిత్తూరు వరకు పొడిగించాలని, అలాగే నంద్యాల నుంచి డోన్ మీదుగా కర్నూల్ వరకు నడిచే రైలును అనంతపురం వరకు పొడగించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, రైతు సంఘ జిల్లా కార్యదర్శి సోమన్న తదితరులు ఉన్నారు.

'కారుణ్య నియామకాలు చేపట్టాలి'

ఆత్మకూరురూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): కారుణ్య నియామకాలు చేపట్టాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జవహర్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారంఆయన మాట్లాడుతూ.. మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టక పోవడంతో కుటుంబ పోషణ, విద్యార్థుల చదువులకు పలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే 12వ పీఆర్సీ ఇప్పటికే 22 నెలలు ఆలస్యమైందని, 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల పాత బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కామేశ్వరీదేవికి బంగారు హారం సమర్పణ



బంగారు హారాన్ని అందజేస్తున్న భక్తులు

మహానంది, మే 11 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలోని కామేశ్వరీదేవి అమ్మవారికి బంగారు హారాన్ని హైదరాబాద్‌కు చెందిన రామచంద్రమూర్తి, వరలక్ష్మి దంపతులు సమర్పించారు. ఆలయంలోని కల్యాణ మండపంలో భక్తులు ఆదివారం 57 గ్రాముల బంగారు హారాన్ని వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మకు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం క్యాషియర్ నాగభూషణం పాల్గొన్నారు.

లక్ష్మీచెన్నకేశవ స్వామికి ఎంపీ పూజలు



లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న ఎంపీ బైరెడ్డి శబరి

మిడుతూరు, మే 11(ఆంధ్రజ్యోతి): మిడుతూరు గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరునాళ్ల సందర్భంగా ఆదివారం స్వామిని ఎంపీ బైరెడ్డి శబరి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఏవో వెంకటరమణ పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తువ్వాభగీరథ రెడ్డి, బన్నూరు చంద్రారెడ్డి, తువ్వా అయ్యపురెడ్డి, పూల మౌలాలి స్వగృహాలకు వెళ్లారు. ఎంపీ బైరెడ్డి శబరి వెంట మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టర్ మహేష్‌నాయుడు, గుండం స్వామి రెడ్డి, రామసుబ్బారెడ్డి, సీతారామి రెడ్డి, అంకిరెడ్డి, చంద్రశేఖర రెడ్డి, గోకారి, రామ చంద్రుడు, నాగేశ్వరరావు, నాగశేషులు, ఆలయ సేవా కమిటీ మెంబరు కృష్ణమోహన్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

గడివేముల, మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు అంకురార్పణ, కలశ స్థాపన చేశారు. గ్రామ పెద్దలు మంగళవాయిద్యాలతో పుట్టమన్ను సేకరించారు. అనంతరం వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబందం కార్యక్రమాలు నిర్వహించారు. స్వామికి మంగళహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బి.కోడూరులో కార్డన్ సెర్చ్

నంద్యాల టౌన్, మే 11(ఆంధ్రజ్యోతి): బండిఆత్మకూరు మండలంలోని బి.కోడూరులో ఆదివారం తెల్లవారు జామును కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ మాట్లాడుతూ.. ఎస్పీ ఆదేశాల మేరకు తనతో పాటు మహానంది, గోస్పాడు ఎస్ఐలు రామ్మోహన్, వెంకటప్రసాద్ 20 మంది సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమానితులను, నేర చరిత్ర కలిగిన వారి వేలి ముద్రలు తీసుకున్నట్లు తెలి పారు. గ్రామల్లో అల్లర్లకు, గొడవలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో 10 మద్యం బాటిళ్లు, సరైన పత్రాలు లేని 6 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి

● పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ లే అవుట్లు ● చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు



మిడ్తూరు రోడ్డులో వెలిసిన నూతన వెంచర్



నాగలూటి రోడ్డులో వెలిసిన వెంచర్

నందికొట్కూరు, మే 11(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో రియల్టర్లు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇష్టారాజ్యంగా లే అవుట్లు వేస్తున్నారు. నిబంధనలు పక్కన పెట్టి రూ.కోట్లు సంపాదిస్తున్నారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్చాలంటే మార్కెట్ విలువకు తగ్గట్టుగా ప్రభుత్వానికి రుసుము చెల్లించాలి. ఆ రసీదుతో తహసీల్దారుకు దరఖాస్తు చేసుకుంటే ఆర్డీవో నుంచి అనుమతులు వస్తాయి. ఇవేవీ చేయకుండానే వ్యవసాయ భూములను లేఅవుట్లుగా మార్చి క్రయవిక్రయాలు చేస్తున్నారు.

నిబంధనలకు తూట్లు

లేఅవుట్లు వేస్తున్న వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు. ప్రభుత్వానికి ఒక్క రూపాయి చెల్లించుండా ప్లాట్లను విక్రయిస్తున్నారు. రెవెన్యూ అధికారులను సైతం లెక్క చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు ఆ భూమిని లేఅవుట్‌గా మార్పు చే సిన ట్ల అనుమతి ఇవ్వాలి. ఆ తర్వాత మున్సిపాలిటీ, ప్రాంతం అయితే పంచాయతీ అనుమతి పొందాలి. ఇవేవీ లేకుండానే పనులు కానిచ్చేస్తున్నారు.

వ్యవసాయ భూముల్లో లే అవుట్లు

రూ.లక్షలతో వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్లు వేసి ఆభూమిని రూ.కోట్లుగా మారుస్తున్నారు. కనీస అనుమతులను పొందడం లేదు. ఎక్కడ పడితే అక్కడ విక్రయాలు చేస్తున్నారు. నందికొట్కూరు పట్టణంతో పాటు నాగలూటి, దామగట్ల, బొల్లవరం, మండ్లెం, వీపనగండ్ల గ్రామాలకు చెందిన వ్యవసాయ భూముల్లో భారీగా లేఅవుట్లు వెలిశాయి. భూమిని కొనుగోలు చేసిన వెంటనే ప్రైవేట్ సర్వేయర్లతో కుమ్మక్కై భూములను లే అవుట్లుగా మారుస్తున్నారు. వెంటనే వాటిని విక్రయించి సొమ్ము చేసుకొంటూ రియల్టర్లు హవా కొనసాగిస్తున్నారు.

నామమాత్రంగా అధికారుల దాడులు

అక్రమంగా వెలుస్తున్న వెంచర్లపై మున్సిపల్ అధికారులు నామమాత్రంగా దాడులు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందుగా నోటీసులు ఇవ్వడం, ఆ తర్వాత వెంచర్లలో పాతిన రాళ్లను తొలగించడం చేస్తున్నారు. మరో నెల రెండు నెలల తర్వాత అదే వెంచర్లలో తిరిగి రాళ్లు వెలుస్తున్నాయి. పట్టణంలోని ప్రతి వెంచర్‌లో అధికారులు ఒకసారైనా వేసిన రాళ్లను తొలగించాల్సిందే. ఒక సారి తొలగించి తిరిగి పాతిన రాళ్లను అధికారులు ముట్టుకున్న దాఖలాలు లేవు. దీని వెనుక అంతర్యం ఏమిటో మున్సిపల్ అధికారులే చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు



పట్టణంలో అక్రమంగా వెలుస్తున్న వెంచర్లపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటున్నాం. నేను వచ్చినప్పటి వెలసిన అక్రమ వెంచర్లన్నింటికీ రెండు సార్లు నోటీసులు ఇచ్చాం. అక్రమ వెంచర్ల సర్వే నెంబర్లను రిజిస్ట్రేషన్లు చేయవద్దని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందజేశాం. నంద్యాల రోడ్డులో ఉన్న అక్రమ వెంచర్లలో రోడ్లను తొలగించాం.

బేబి, మున్సిపల్ కమిషనర్, నందికొట్కూరు

మంచి పౌరులుగా మెలగాలి: ఎస్పీ

నంద్యాల టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): నేర చరిత్ర కల్గిన వారు అవటువంటి ప్రవృత్తి మానుకోని సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా సూచించారు. ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లల్లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రౌడీ షీటర్ల నేరచరిత్ర కల్గిన వ్యక్తుల ప్రవర్తన వారు నిర్వర్తించే పనులు ప్రస్తుత వారి జీవన విధానం పట్ల నిఘా ఉంచామన్నారు. రౌడీ షీటర్లు దురుసుగా ప్రవర్తిస్తే మళ్లి నేరం చేస్తే వారిపై బైండోవర్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామన్నారు. నేరి చరిత్ర కల్గిన వారి ఫొటోలను హిస్టరీ షీట్లను వారి పరిధిలోని పోలీసు స్టేషన్లలో పొందుపరస్తున్నట్లు చెప్పారు. పోలీసుల మాటలు పట్టించుకోకుండా నేరం చేస్తే వారిపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

'మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు'

మహానంది, మే 11 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం మహానంది మండలం బోయలకుంట్ల మెట్ట వద్ద వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు, హెల్మెట్ లేని 20 మంది వాహనదారులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

ఆత్మకూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణ శివార్లలోని శ్రీశైలం రస్తాలో ఆదివారం ఉదయం జరిగిన ఆర్టీసీ బస్సును కారు ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. వివరాలివీ.. గుంటూరుకు చెందిన డేవిడ్, ప్రసాద్ అనే వ్యక్తుల్తు తెలంగాణలోని గద్వాల జిల్లా ఐజలో చర్చి ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరయ్యేందుకు కారులో బయలుదేరారు. ఈక్రమంలోనే ఆత్మకూరు శివార్లలోని శ్రీశైలం రస్తాలో వున్న రైస్‌మిల్ సమీపంలో కర్నూలు-1 డిపో నుంచి శ్రీశైలానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సును కారు కుడివైపున ఢీకొట్టింది. ఆతర్వాత కారును తప్పించే క్రమంలో ఎడమ వైపు మళ్లీ చెట్టును ఢీకొట్టింది. కారు ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో డ్రైవర్ డేవిడ్‌కు ఎలాంటి గాయాలు కానప్పటికీ కారులో ఉన్న మరోవ్యక్తి ప్రసాద్‌కు స్వల్పంగా గాయాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించారు. ఘటనపై ఆత్మకూరు అర్బన్ సీఐ రాము దర్యాప్తు చేశారు.

కన్నల పండువగా నారసింహుడి కల్యాణం



నంద్యాలలో శ్రీదేవి, భూదేవి సమేత మద్దులేటి లక్ష్మీనృసింహ స్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

నంద్యాల కల్చరల్, మే 11(ఆంధ్రజ్యోతి): నంద్యాల తెలుగుపేటలో వెలసిన ఘణమద్దిలేటి లక్ష్మీ నృసింహాస్వామి ఆలయ సప్తవిశంతి(27)వ వార్షిక వేడుకలు శనివారంనుంచి వైభవంగా నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వాహకులు మధుసూదన్ రాయల్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం , నరసింహ జయంతి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణాన్ని త్రిదండి చిన్న జీయర్‌స్వామి శిష్యులు అందలం నరసింహచార్యులు అర్చకత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీరామమూర్తి, భక్తులు పాల్గొన్నారు.



ఆత్మకూరు: కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఆత్మకూరు: లక్ష్మీ చెన్నసమేత నరసింహ స్వామి క్షేత్రంలో స్వామి జయంతి వేడుకలు అశేష జనవాహిని నడుమ వైభవంగా జరిగింది. ఆదివారం స్వాతి నక్షత్ర ముహూర్తాన్ని పురస్కరించుకుని స్వామివారి జయంతి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్లకు లోకకల్యాణార్థం పంచామృతాభిషేకం గావించి పంచసూక్తాలను, కుంకుమార్చనలు చేపట్టారు. ప్రత్యేక అలంకరణ గావించి విశేష పూజలను నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల తరుపున దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని తంతును పూర్తిచేశారు. నల్లకాల్వ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉత్సవమూర్తులకు పల్లకీసేవ, ఊంజల సేవ నిర్వహిం చారు. భక్తులకు దేవస్థానం తరుపున అన్నవితరణ చేపట్టారు.

వీరజవాన్ మురళీనాయక్‌కు నివాళి



మహానందిలో నివాళి అర్పిస్తున్న నాయకులు

మహానంది, మే 11 (ఆంధ్రజ్యోతి): ఇండియా-పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద కాల్పుల్లో మృతి చెందిన మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆదివారం మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ర్యాలీ నిర్వహించారు. మహానంది నంది విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మాజీ సైనికులు సాయిబాబా, సుబ్బరాయిడు, గణేష్‌తో పాటు టీడీపీ నాయకులు కాకర్ల శివ,కిట్టు, మారెడ్డి సుబ్రమాణ్యం, క్రాంతికుమార్ యాదవ్, గని చిన్న రంగస్వామి, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఇండియా-పాకిస్థాన్ యుద్ధంలో వీరమరణం పొందిన గిరిజన ముద్దుబిడ్డ అగ్నివీర్ మురళీనాయక్ చిత్రపటానికి స్థానిక పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా సలహాదారు కె.బాలునాయక్, ఉపాధ్యక్షుడు రామ్‌బాలాజీనాయక్, ప్రధాన కార్యదర్శి శివనాయక్ నివాళి అర్పించారు. మురళీనాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆ సంఘం నాయకులు నాగస్వామి నాయక్, మలికలరార్జుననాయక్, రమేష్‌నాయక్ ఉన్నారు.



ఆత్మకూరులో..

ప్రతిభావంతులకు ప్రోత్సాహం

నంద్యాల రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో ప్రతిభావంతులైన విద్యార్థులకు తాము ఎల్లప్పుడు ప్రోత్సాహం అందిస్తామని నగర (ఉప్పర) సంఘ జిల్లా అధ్యక్షుడు సురేష్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టెక్కె భారతమాత గుడిలో నగర సంఘ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కమిట మెంబర్ చిలకల మురళీ మోహన్, బోయిన బాలాజీ, హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

గడివేముల, మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-2000 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాలకు పర్నిచర్‌ను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫొటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.

గోర్లయ్యా.. అభివృద్ధి ఏదయ్యా..?

● మఠాన్ని విస్మరించిన దేవదాయశాఖ అధికారులు

● మరుగున పడిన చారిత్రక ప్రాంతం



గోర్లయ్య మఠం

మహానంది, మే 11(ఆంధ్రజ్యోతి): మహానంది పరిసరాల్లోని పురాతన చరిత్రకల్గిన గోర్లయ్య మఠం అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరుకుంది. దేవదాయశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి పరిస్థితి నెలకొందని భక్తులు వాపోతున్నారు. నవనందుల క్షేత్రాల్లో ప్రాచుర్యం పొందిన మహిమానిత్వ క్షేత్రం మహానంది. నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శివక్షేత్రం. ఇక్కడ ఎందరో పుణ్యమూర్తులు స్వయంభూ లింగానికి పూజలు నిర్వహించినట్లు పురాణాల్లో ఉంది. అందులో ఒకరు గోర్లయ్య. గోర్లయ్య పూర్వం అప్పటి ఉమ్మడి రాష్ట్రం మద్రాసు నుంచి ఇక్కడికి వచ్చినట్లు పూర్వీకుల కథనం. మహానందిలోని ప్రధాన ఆలయానికి ఎదురుగా మంటపం నిర్మించి నేల అడుగు భాగంలో శివలింగాన్ని ప్రతిష్ఠించారు. నిత్యం ధాన్యం చేస్తూ శివలింగం నుంచి నేటికి నీరు ధారగా ప్రవహిస్తోంది. అయితే ఆ నీరు ఎక్కడికి చేరుతుందనేది నేటికీ ప్రశ్నార్థకంగానే మిగిలింది. తన మహిమలతో క్షేత్ర అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిసింది. నల్లమల అటవీ ప్రాంతం నుంచి బంగారు తీసుకొని వచ్చి ఇక్కడ అభివృద్ధికి ఉపయోగించే వారని పూర్వీకుల కథనం. మద్రాసులో కూడా గోర్లయ్య మఠం నిర్మించారు. ఒకే రోజు మహానంది క్షేత్రంలో, మద్రాసులో పూజలు నిర్వహించి తన మహిమలను గోర్లయ్య చాటి చెప్పినట్లు పురాణాల్లో ఉంది. మహానంది మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పెళ్లిపెద్దగా వ్యవహరించే నంద్యాల బ్రహ్మనందీశ్వరుని ఉత్సవ మూర్తుల విగ్రహాలను కూడ గోర్లయ్య మఠం వద్ద ఆశీనులు గావించి, అనంతరం ఆలయం వద్దకు చేర్చే సంప్రదాయం నేటికీ కొనసాగుతునే ఉంది.



దెబ్బతిన్న గోర్లయ్య విగ్రహం



అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు

అలాంటి చరిత్ర కలిగిన గోర్లయ్య మఠం నేడు అభివృద్ధికి నోచుకోవడం లేదు. దీంతో అటువైపు వెళ్ళే భక్తులు అపరిశుభ్రంగా ఉన్న గోర్లయ్య మఠం పరిసరాలను చూసి భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవదాయశాఖ అధికారులు అభివృద్ధి చేసి, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

గోర్లయ్య మఠాన్ని అభివృద్ధి చేస్తాం

మహానంది పరిసరాల్లోని పురాతన గోర్లయ్య మఠాన్ని క్షేత్ర అభివృద్ధిలో తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి చేస్తాం. దీనిపై ఆర్కిటెక్ బృందం సభ్యులతో కూడా చర్చించాం. త్వరలో క్షేత్రంలో భక్తులు దర్శించే మరో ఆధ్యాత్మిక కేంద్రంగా గోర్లయ్య మఠాన్ని ఆధునికీకరిస్తాం.

- ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి

సంజీవరాయుడుకు కవిరత్న పురస్కారం



పురస్కారం అందుకుంటున్న సంజీవరాయుడు

డోన్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): డోన్ మండలం గోసానిపల్లెల ప్రాథమికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, కవి రచయిత డాక్టర్ అనుగోలు సంజీవరాయుడు జాతీయ స్థాయి కవిరత్న పురస్కారం వరించింది. ఏలూరులోని మహాలక్ష్మి గోపాలస్వామి కల్యాణ మండపంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సంజీవరాయుడు మాట్లాడుతూ పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, గజల్ శ్రీనివాస్, కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారధి, పలువురు డోన్ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

16నుంచి రాష్ట్రస్థాయి వృషభాల పోటీలు

కోవెలకుంట్ల, మే 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో పాండురంగ విఠలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి వృషభాల పోటీలు 16నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుద్దేటి గుండయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 16న న్యూ కేటగిరి ఎద్దుల బలప్రదర్శన, 17న నాలుగుపండ్ల ఎద్దుల బలప్రదర్శన పోటీలు ఉంటాయన్నారు. న్యూకేటగిరి విభాగంలో గెలుపొందిన ఎద్దు ల యజమానులకు మొదటి బహుమతి రూ.లక్షా 10వేలు దాత మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, రెండో బహుమతి రూ. 90వేలు దాత కాకి రమేశ్, మూడో బహుమతి రూ. 70వేలు కుమార్ ఆగ్రో ఇండస్ట్రీస్, నాలుగో బహుమతి రూ. 50వేలు దాత నారాయణరెడ్డి, ఐదో బహుమతి రూ. 40వేలు దాత రితీష్, 6వ బహుమతి రూ. 30వేలు దాత రవీంద్రనాథ రెడ్డి, 7వ బహుమతి రూ. 20వేలు దాత ముఖమల సతీష్‌రెడ్డి, 8వ బహుమతి రూ.15వేలు దాత ముక్కమల వెంకటసుబ్బారెడ్డి, 9వ బహుమతి 10వేలు దాత యాదాటి పుల్లయ్య, అలాగే నాలుగు పళ్ల వృషభాల పోటీల్లో దాతలు ఐవీ ఉగ్రసేనారెడ్డి, చిన్ననరసింహారెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌రెడ్డి, సన్న, గువ్వల రాంక్రిష్ణరెడ్డి, గువ్వల నాగేశ్వర్‌రెడ్డి నగదు బహుమతులు ఇస్తారన్నారు. పోటీలు ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండులో నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలకు నిర్వహణ ఖర్చుకు దాతలు కాటంరెడ్డి మల్లికార్జునరెడ్డి రామాంజనేయులు, గువ్వల సుబ్బారెడ్డి , అమర్‌నాథరెడ్డి ఇచ్చారన్నారు.

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి

అవుకు, మే 11 (ఆంధ్రజ్యోతి) : సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని చల్లా విఘ్నేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు నూతన తేరు రావటంతో గ్రామ ప్రజలతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీభూలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి రథం శిథిలావస్థకు చేరటంతో దివంగత ఎమ్మెల్సీ చల్లా రామక్రిష్ణారెడ్డి జ్ఞాపకార్థం రూ. 45లక్షలు సొంత నిధులతో నూతన రథాన్ని తయారు చేయించి స్వామి వారికి సమర్పించామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రథానికి పూజలు చేస్తున్న విఘ్నేశ్వరరెడ్డి

వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం

ఆళ్లగడ్డ, మే11 (ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని టీడీపీ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని జగత్‌విఖ్యాత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలు ఉషారాణి, కళాశాల ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాసరెడ్డి, ఇన్నర్‌వీల్ చారిటబుల్ అధ్యక్షురాలు టీఎంసీ గాయత్రిదేవి, విజయ, సరోజ, విజయలక్ష్మి, మాదవి, శ్రీదేవి, కృష్ణకుమారి, శాంతిరామ్ వైద్యులు సింధూరి పాల్గొన్నారు.

ఆవుల పబ్బం పూజలు ప్రారంభం

రుద్రవరం, మే 11 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరం మండలంలోని యల్లావత్తుల గ్రామంలో ఆదివారం గంగ జాతర ఆవుల పబ్బం పూజలు ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రవేశం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకారం చేశారు. గంగ జాతర పురస్కరించుకుని గ్రామంలోని అన్ని దేవాలయాల్లో కొలువుదీరిన గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

శిరివెళ్ల, మే 11(ఆంధ్రజ్యోతి) : నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ దేవిశెట్టి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో మొదటి సంవత్సరం పరీక్షలకు 122మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు ఆరుగురు విద్యార్థులు రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.

సత్యనారాయణస్వామి ఆలయంలో పూజలు

రుద్రవరం, మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సత్య నారాయణ స్వామి ఆలయంలో అర్చకులు విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అభిషేకం నిర్వహించారు. ఆలయంలో గంగిశెట్టి రమేశ్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

సింహవాహనంపై విఠలేశ్వరస్వామి

కోవెలకుంట్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో వెలసిన పాండురంగ విఠలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు వేణుగోపాలచారి, సుదర్శనచారి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుద్దేటి గుండయ్య, కమిటి సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గాడిదల బరువు పందెం పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ గుండయ్య

కోవెలకుంట్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాండురంగ విఠలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం గాడిదల బరువు పందెం పోటీలను నిర్వహించారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గడ్డం నాగేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బీవీ ప్రసాద్‌రెడ్డి, పాండురంగస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గుద్దేటి గుండయ్య పోటీలను ప్రారంభించారు. పోటీల్లో సుమారు 13 గాడిదలు పాల్గొన్నాయి. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూగజీవాల అరణ్య రోదన

- తాగునీటి కోసం తిప్పలు
- నిరుపయోగంగా నీటి తొట్లు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం



సాధుకొట్టం సమీపంలో నిరుపయోగంగా ఉన్న నీటి తొట్టి



అవుకు మండలంలో నీటి తొట్టి ఇలా..

బనగానపల్లె, మే 11 (ఆంధ్రజ్యోతి): మూగజీవాలకు తాగునీటి కోసం అరణ్య రోదన తప్పడం లేదు. ప్రభుత్వం వేసవిలో జీవాల దాహార్తిని తీర్చడానికి గ్రామ పరిసరాల్లో నీటి తొట్లను నిర్మించడానికి సిద్ధమైంది. అయితే ఈ లక్ష్యం నీరుగారిపోతోంది. నిధులు మంజూరు చేసినా ఒక్కో తొట్టి నిర్మాణానికి రూ.20వేలు వరకు ఖర్చు చేసింది. అయినా అవి నిరుపయోగంగా మారాయి. అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వం వెరసి జీవాలను ఇక్కట్ల పాలు చేస్తోంది.

నియోజకవర్గంలో 60 నీటి తొట్లు

బనగానసపల్లె నియోజకవర్గంలో సుమారు 60 నీటి తొట్లను నిర్మించారు. ప్రతి రోజు నీటిని ఆ తొట్లలో నింపేందుకు అనువుగా వీటిని ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది. అయితే ఆ నిబంధనను పాటించలేదు. నీరు లేని చోట కూడా వీటిని నిర్మించారు. దీంతో ఇవి అలంకారప్రాయంగా మారాయి.

ఆనవాళ్లు లేకుండా పోయాయి

ప్రభుత్వం పెట్టిన నిధులు వృథా కాగా కొన్ని నీటితొట్లు ఆనవాళ్లు లేకుండా పోయాయి. కొన్నింటిని ధ్వంసం చేశారు. బనగానపల్లె మండలంలో 18 నీటి తొట్లు నిర్మిచారు. కొలిమిగుండ్ల, అవుకు, కోవెలకుంట్ల, సంజామల మండలాల్లో 42 నీటి తొట్లను పూర్తిచేశారు. వీటికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను ఖర్చుచేశారు. ఇప్పటివరకు ఒక తొట్టిని కూడా నీటితో నింప లేదు. ప్రభుత్వం ఎంతో సదుద్దేశ్యంతో చేపట్టిన పథకం లక్ష్యం నెరవేరలేదు. కేవలం బిల్లుల కోసమే వీటిని నిర్మించారన్న ఆరోపణలు ఉన్నాయి.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



రథాన్ని లాగుతున్న భక్తులు

డోన్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యాపదిన్నెలో లక్ష్మీ నరసింహస్వామి తిరునాళ్ల ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారి కల్యాణం అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కన్నుల పండువగా సాగింది. స్వామి వారి కల్యాణాన్ని తిలకించిన భక్తులు మంత్రముగ్ధుల య్యారు. అంతకుముందు ఆలయంలో స్వామివారికి తెల్లవారుజాము నుంచే ప్రత్యేకపూజలు, అభిషేకాలు అర్చకులు నిర్వహించారు.



లక్ష్మీనరసింహస్వామి కల్యాణంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, మహిళలు

వైభవంగా రథోత్సవం

లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్లను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం స్వామివారి రథోత్సవం రమణీయంగా సాగింది. గ్రామ ఆలయం వద్ద నుంచి రథాన్ని లాగుతూ నమో నారసింహ నమో నమః అంటూ ముందుకు సాగారు. రథోత్సవ కార్యక్రమం అశేష భక్తజనవాహిని మధ్య కన్నుల పండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓ వైపు ప్రమాదం.. మరో వైపు చోరీ

- కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు
- నలుగురికి తీవ్రగాయాలు
- కారులో నుంచి బంగారు, నగదు దొంగతనం
- లబోదిబోమంటులున్న బాధితులు



ప్రమాదానికి గురైన కారు

కొలిమిగుండ్ల, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఓ వైపు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బాధ పడుతుంటే వారి కారులో నుంచే దొంగలు బంగారం, నగదు చోరీకి పాల్పడ్డారు. ఈ వింత ఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు వివరాలు.. కనకాద్రి పల్లెకు చెందిన ప్రసాద్, విజయ్, నందిని, సుబ్బరాయుడు అహోబిలం పుణ్యక్షేత్రానికి వెళ్లి పిల్లల పుట్టెంటుకలు తీసి స్వగ్రామానికి పయనమయ్యారు. శనివారం అర్ధరాత్రి కొలిమిగుండ్ల సమీపంలో కస్తూర్బా పాఠశాల వద్ద వారు ప్రయాణిస్తున్న బొలెరో వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. దీంతో గాయాలైన వారిని 108 వాహనంలో తాడిపత్రికి తరలించారు. పుట్టెంటుకల వేడుకల్లో బంధువులు అందించిన నాలుగు బంగారు ఉంగరాలు, ఒక బంగారు గొలుసు, రూ.50వేల నగదును కారులోనే ఉండిపోయాయి. దీంతో ప్రమాద స్థలి నుంచి అందరూ వెళ్లిపోయాక అర్ధరాత్రి దొంగలు ఈచోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు డబ్బు, బంగారు వస్తువులు ఉన్న విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఆదివారం వారు వచ్చి చూడగా బంగారు ఆభరణాలు, నగదును దోచుకెళ్లినట్లు బాధితులు వాపోతున్నారు. దీంతో వారు లబోదిబోమంటున్నారు.



తీవ్రంగా గాయపడిన విజయ్

ఘనంగా నృసింహస్వామి గరుడోత్సవం

- చక్రస్నానంతో ప్రత్యేక పూజలు
- వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు

ఆళ్లగడ్డ, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో నృసింహస్వామి జయంతి బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం గరుడోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో ఎగువ, దిగువ అహోబిల దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేదపండితులు కిడాంబి వేణుగోపాలన్ స్వామి, మణియర్ సౌమ్యనారాయణన్ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీసుదర్శన చక్రరాజ స్వామికి 108 కలశాలతో విశేష తిరుమంజనం నిర్వహించారు. దేవస్థానం వేదపండితులు వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఎగువ అహోబిలంలో కూడా నరసింహ జయంతి స్వాతి పర్వదినం సందర్భంగా శ్రీ జ్వాలా నరసింహస్వామి చెంచులక్ష్మి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం మేనేజర్ మాధవన్, మనియర్ సౌమ్యనారాయణ, అర్చకులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలకు ఆళ్లగడ్డకు చెందిన హిమబిందు, రవికాంత్‌చౌదరి, తాడికొండకు చెందిన మంగళ రాజ్య లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, అహోబిలం మఠం సంత్ శఠగోపన్ ఉభయదారులుగా వ్యవహరించారు.



స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చాగలమర్రి, మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం చాగలమర్రిలోని ఆర్సీఎం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల (1999-2000)పది బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉల్లాసంగా సాగింది. దాదాపు 25 ఏళ్ల తరువాత ఒకే వేదికపై చేరిన చిన్ననాటి మిత్రులు ఒకరినొకరు పల కరించుకుంటూ సంతోషంగా గడిపారు. గురువులు హెచ్ఎం విజయ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జోజిరెడ్డి, మౌలాలి, ఆంథోనమ్మ, రాజ్‌కుమార్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుందరయ్య, చంద్రశేఖర్ లను సన్మానించారు. దివంగతులైన ఉపాధ్యాయులు సురేష్‌వర్మ, నారాయణమ్మ, విద్యార్థులు స్వాతి, మీనా కుమారి, లక్ష్మీరెడ్డి, బయన్న ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి నివాళులర్పించారు.



చాగలమర్రిలో గురువులతో పూర్వ విద్యార్థులు

రుద్రవరంలో..

రుద్రవరం : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 2006-07 పూర్వవిద్యార్థుల పదో తరగతి విద్యార్థులు కలుసుకుని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రుద్రవరంలోని పడమటివీధి ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ఉపాధ్యాయులను ఊరేగింపుగా తీసుకవచ్చి పాఠశాల సమీపంలో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల హెచ్ఎం సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



రుద్రవరంలో ...

సామూహిక వడిబియ్యంతో గ్రామోత్సవం

చాగలమర్రి, మే 11 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని గంగమ్మ, చౌడేశ్వరిదేవి, చాగలమ్మ దేవతలకు మాతృదినోత్సవం సందర్భంగా మహిళలు సామూహికంగా వడిబియ్యం సమర్పించేందుకు ఆదివారం గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గంగమ్మ, చౌడేశ్వరి దేవతలకు వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంయోజిత కన్వీనర్ లక్ష్మీదేవి, టీఎస్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా హనుమంత ఉత్సవం

చాగలమర్రి, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లాల క్షేత్రంలో చెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం హనుమంతోత్సవం వైభవంగా నిర్వహించారు. చెన్నకేశవ ఉత్సవమూర్తులచే గ్రామోత్సవం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటరమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హోరాహోరీగా రాతిదూలం పోటీలు

చాగలమర్రి, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇడమడక గ్రామంలో గంగ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయస్థాయి రాతిదూలం పోటీలు ఆదివారం హోరాహోరీగా సాగాయి. ఈపోటీలను మైదుకూరు ఎమ్మెల్యే పుత్ర సుధాకర్‌యాదవ్ ప్రారంభించారు. గెలుపొందిన ఎద్దుల యజమానులకు దాతల సహకారంతో నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

రోడ్ల పై దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు

ఆళ్లగడ్డ, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సంతమార్కెట్ ఫుట్‌పాత్‌ను అక్రమించి దుకాణాలు ఏర్పాటుచేస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి హెచ్చరించారు. కమిషనర్ కిషోర్ ఆదేశాల మేరకు ఆదివారం సంతమార్కెట్లో తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్న కూరగాయల వ్యాపారులను వెంటనే ఖాళీ చేయించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు వేస్తామన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

కోవెలకుంట్ల, మే 11 (ఆంధ్రజ్యోతి) : ప్రజారవాణా సమస్యలపై సోమవారం ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు తెలిపారు. కోవెలకుంట్ల డిపో పరిధిలో ఏవైనా సమస్యలు ఫిర్యాదులను సెల్ నెంబరు 9959225798కు తెలపాలని కోరారు.

ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల పరిశీలకుడిగా సుబ్బారెడ్డి

డోన్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల పరిశీలకుడుగా రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా ఆదివారం ఆదోనిలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడును ఆయన నివాసంలో ధర్మవరం సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పార్టీ బలోపేతానికి కమిటీలు పూర్తి చేయాలన్న అంశాలపై చర్చించారు. అలాగే మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి పలు అంశాలపై చర్చించారు.

దరఖాస్తు చేసుకోండి

బనగానపల్లె/డోన్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్.ఓబులేసు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. టెట్ అర్హత సాధించిన బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 15లోగా జిల్లా వెనుకబడిన తరగతులు, సాధికారిత అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. విద్యార్హత, కులం, ఇన్‌కం, ఆధార్, టెట్ హాల్‌టికెట్, టెట్ మార్కులిస్టు జిరాక్స్‌ను జతపరచాలని పేర్కొన్నారు. అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు.

ముగిసిన లక్ష్మిమద్దిలేటి స్వామి తిరునాళ్ల

డోన్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనపకుంట గ్రామంలో లక్ష్మి మద్దిలేటి స్వామి తిరునాళ్ల ఆదివారం ముగిసింది. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి విశేష పూజలు చేశారు. ముగింపు వేడుకల సందర్భంగా గ్రామంలో పురుషులకు కబడ్డీ పోటీలు నిర్వహించి గ్రామ పెద్దలు, దాతలు నగదు బహుమతులు అందజేశారు.

మురళీనాయక్‌కు ఘననివాళి



మురళీనాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బేతంచెర్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): 'ఆపరేషన్ సిందూర్'లో వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్‌తో పాటు మృతి చెందిన భారత సైనికులకు అఖిల భారత విద్యార్థి, యువజన సమాఖ్య, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఆదివారం పట్టణంలోనీ సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఉదయ్, ఎల్లకృష్ణ, ప్రదీప్ ఆధ్వర్యంలో జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మధు, కృష్ణ, శేషాద్రి, గంగాధర్, సూర్యతేజ, రాజ వంశీ, నాగన్న, గణేష్, హరి, రాజా రమేష్, అశోక్, రాజేష్, కార్తీక్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో..

డోన్ టౌన్: పెన్షనర్ల సంఘం కార్యాలయంలో జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి పెన్షనర్ల సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కేఎన్ భానుసింగ్, సుబ్బరాయుడు, గోపాల్, రామదాసు రెడ్డి, మౌలాలి, సుబ్రహ్మణ్యం, అంజనేయులు పాల్గొన్నారు.

నేటి నుంచి దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

ప్యాపిలి, మే 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక కనకదుర్గమ్మదేవి ఆలయంలో సోమవారం నుంచి వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో మూడురోజుల పాటు వేడుకలు నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

ఘనంగా మాతృ దినోత్సవం



ప్రశంసాపత్రాలు అందుకున్న మహిళలు, అతిథులు

డోన్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని నెహ్రూనగర్‌లోని పార్కులో మహిళలకు 3కే, 5 కే, 8కే వాకింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు మెడల్స్‌తో పాటు ప్రోత్సాహక బహుమతులను ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు మద్దమ్మ, సెక్రటరీ శకుంతలరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, డా.బాల చంద్రారెడ్డి, డా.అనితా రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తిమ్మయ్య గంగిరెడ్డి, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు మర్రి సరళాదేవి, రాజా సుజాత, సప్తశైల సుమిత్ర, శైలజారెడ్డి తదితరులున్నారు.

కంటి వైద్య శిబిరం

బనగానపల్లె, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. యూటీఎ మండల అధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ బీవీ క్రాంతి పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, సహాధ్యక్షులు సత్యప్రకాశ్, జిల్లా కార్యదర్శి అరవింద్, గౌరవ అధ్యక్షులు సుధాకర్, సహాధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా కౌన్సిలర్లు సతీశ్, పూజారి శ్రీనివాస్, వైద్య సిబ్బంది సతీశ్‌రడెడ్డి, అస్సలాం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి 33 కేవీ ఫీడర్ లైన్ షిఫ్ట్ కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ రూరల్ ఏఈ నాగేశ్వర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జగదుర్తి సబ్ స్టేషన్ పరిధిలోని రైతులకు ఇవ్వాల్సిన త్రీఫేస్ కరెంటు రాత్రి 3గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు ఇస్తామన్నారు. ప్రజలు, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల, మే 11 (ఆంధ్రజ్యోతి) : చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఈఘటన కనకాద్రిపల్లె గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పుచ్చా తిరుమల్‌రెడ్డి(45) నాపరాళ్ల పరిశ్రమల ద్వారా వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు. ఇటీవల అప్పులు అధికం కావడం, అవి తీర్చడానికి మార్గంలేక, జీవితంపై విరక్తి చెంది శని వారం తెల్లవారుజామున ఇంట్లో సిలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు గమనించి కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. భార్య సత్యఅనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తులపై నిఘా: సీఐ

కొలిమిగుండ్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సీఐ రమేష్‌బాబు అన్నారు. ప్రస్తుతం నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఆదివారం ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని ప్రధాన రహదారులు కూడళ్లలో విస్తృత తనిఖీలు చేపట్టారు. వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ సూచించారు.